క్లుప్తంగా

కరాటే విద్యార్థులకు బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలు



కొత్తకోట: పట్టణ కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో గాడ్స్ ఆన్ వారియర్స్ షోటోఖాన్ కరాటే అకాడమీకి చెందిన విద్యార్థులకు శుక్రవారం బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలు నిర్వహించినట్లు క్లబ్ ఫౌండర్, ఆలిండియా స్టైల్ చీఫ్ అబ్దుల్ నబీ తెలిపారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బెల్టులు, సర్టిఫికెట్లను అందజేశారు. బాలికల విభాగంలో అనిరిత, యోగేశ్వరి గ్రీన్ బెల్ట్ సాధించడంతో పాటు డబుల్ ప్రమోషన్ సాధించారు. కార్యక్రమంలో సీనియర్ కరాటే మాస్టర్స్ హరీష్‌యాదవ్, జాఫర్ సాధిక్, మంజునాథ్, ఇంతియాజ్, జహంగీర్, కురుమూర్తి, శివరాజ్, పవన్‌తేజ్, జశ్వంత్‌చారి, కార్తికేయ, అంజి పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

పెబ్బేరు రూరల్: మండలంలోని రాంపురం నుంచి వనపర్తికి అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను శుక్రవారం పట్టుకొని కేసు నమోదు చేశామని ఎస్ఐ జయన్న తెలిపారు. రాంపురం గ్రామానికి చెందిన ట్రాక్టర్ యజమాని పుట్ట ఆంజనేయులు, డ్రైవర్ గుజ్జుల నరేష్ రాంపురం నుంచి ఇసుకను అక్రమంగా జిల్లా కేంద్రానికి తరలిస్తున్నారు. వనపర్తి పట్టణంలో చౌడేశ్వరీ ఆలయం వద్ద పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులు ట్రాక్టర్‌ను ఆపి అనుమతి పత్రాలు చూపించమని అడగగా.. ఎలాంటి పత్రాలు లేకపోవడంతో ట్రాక్టర్‌ను పోలీస్ స్టేషన్‌కు తరలించి, ఇద్దరిపై కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతి లేకుండా ఎవరైనా ఇసుక అక్రమ రవాణా చేస్తే కేసు నమోదు చేస్తామన్నారు.

న్యాయం జరిగే వరకు పోరాటం

పెబ్బేరు రూరల్: తన ట్రాక్టర్‌ను తనకు అప్పజెప్పాలని శ్రీరంగాపురం మండలంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన దళిత మహిళ పైదమ్మ తహసీల్దార్ కార్యాలయం ఎదుట చేస్తున్న రిలే నిరాహార దీక్ష శుక్రవారం నాటికి 17వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2019లో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీపై ట్రాక్టర్ కొనుగోలు చేశామన్నారు. వాయిదాలు కట్టడంలో ఇబ్బందులు రావడంతో అదే గ్రామానికి చెందిన ఆనంద్ అనే వ్యక్తికి ఒక ఏడాదికి కిరాయికి ఇచ్చామని తెలిపారు. ఆర్వాత తన ట్రాక్టర్ తనకు ఇవ్వమని అడిగితే మాకు ట్రాక్టర్ అమ్మినారని దబాయిస్తున్నాడని వాపోయారు. అధికారులకు విన్నవించినా ప్రయోజనం లేకపోవడంతో దీక్షకు కూర్చున్నానని తెలిపారు. తమకు న్యాయం జరిగే దాక పోరాటం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో గన్నవరం సరోజ, చక్రవర్తి, గోవిందు, ఎర్ర మోహనకృష్ణ, శాంతన్న తదితరులు పాల్గొన్నారు.





పామిరెడ్డిపల్లిలో హోమం చేస్తున్న భక్తులు



ఆత్మకూర్‌లో పూజలు చేస్తున్న భక్తులు

సరస్వతీదేవి దయ ఉంచమ్మా..

ఆత్మకూర్: దేవీశరన్నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా పట్టణంలోని వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో అమ్మవారు సరస్వతీదేవిగా దర్శనమిచ్చారు. ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం చిన్నారులకు అక్షరాలను దిద్దించి నోట్‌బుక్కులు, పెన్నులు విద్యార్థులకు అందించారు. నీలకంఠేశ్వరస్వామి, కోట్లాంజనేయస్వామి, అష్టలక్ష్మి ఆలయంలో, వాల్మీకినగర్‌లో అమ్మవారు సరస్వతిదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. పూజల్లో వెంకటస్వామి, రమేష్‌శెట్టి, గోపి, యాదగిరి, కృష్ణయ్యశెట్టి, దోమ శ్రీను, బాలకృష్ణ, కిరణ్‌కుమార్, ఎంపీపీ బంగారు శ్రీను, విండో అధ్యక్షుడు గాడికృష్ణమూర్తి, గాడి లక్ష్మీనారాయణ, లక్ష్మణ్, గాడి చైతన్య పాల్గొన్నారు.

అమరచింత: పట్టణంలోని వివిధ వార్డుల్లో కొలువైన అమ్మవారు శుక్రవారం ధనలక్ష్మీదేవీగా భక్తులకు ధర్శన మిచ్చారు. పట్టణంలోని అమ్మవారి ఆలయంలో రూ.6,00,116, విఘ్నేశ్వర భవానీనగర్‌లో కొలువుదీరిన అమ్మవారిని రూ.18,11,101 అలంకరించారు.

పాన్‌గల్: మండలంలోని కేతేపల్లి కన్యాకపరమేశ్వరి ఆలయంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆరో రోజు శుక్రవారం అమ్మవారు సరస్వతీదేవిగా దర్శనమిచ్చారు. పూజల్లో ఆర్యవైశ్య సంఘం నాయకులు వీరన్నశెట్టి, రాంబాబుశెట్టి, నవీన్‌శెట్టి, శ్రీనివాసులు శెట్టి, మురళీ శెట్టి, మాణిక్యంశెట్టి పాల్గొన్నారు.

కొత్తకోట రూరల్: మండలంలోని కానాయపల్లి శివారులో గల దత్తకోటిలింగేశ్వరస్వామి ఆలయంలో గల శ్రీజ్ఞానాంభికాదేవి ఆరో రోజు ధనలక్ష్మీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. అర్చకులు వివిధ రకాల కరెన్సీ నోట్లతో అమ్మవారిని అలంకరించి లలితా సహస్రనామ స్తోత్రముతో శ్రీచక్రానికి కుంకుమార్చన చేసి దూపదీప నైవేద్యాలతో అమ్మవారికి మహామంగళహారతి ఇచ్చారు. అదేవిధంగా వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో, భవానీమాత ఆలయంలో అమ్మవారు సరస్వతీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.

పామిరెడ్డిపల్లిలో..

పెద్దమందడి మండలంలోని పామిరెడ్డిపల్లిలో శుక్రవారం అమ్మవారి సన్నిధిలో హోమం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. పూజల్లో లక్ష్మణ్‌గౌడ్, మాధవరెడ్డి, యాదవరెడ్డి, చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఖిల్లాఘనపురం: మండల కేంద్రంలోని కుర్వగేరి శివాలయం వద్ద కొలువైన అమ్మవారు శుక్రవారం సరస్వతీదేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. అమ్మవారికి ఉదయం, సాయంత్రం అభిషేకం, కుంకుమార్చన చేయడంతో పాటు చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. కార్యక్రమంలో కాగితాల మధు, పూజారి శ్రీనివాస శర్మ, భక్తులు పాల్గొన్నారు.

పెబ్బేరు రూరల్: మండల కేంద్రంలోని గణేష్‌నగర్ కాలనీ 11వ వార్డు చౌడేశ్వరి ఆలయంలో సాయిగణేష్ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన అమ్మవారిని శుక్రవారం జిల్లా బీజేవైఎం అధ్యక్షుడు అనుజ్ఞారెడ్డి, గౌని వేమారెడ్డి దర్శించుకున్నారు.



ఖిల్లాఘనపురంలో అమ్మవారి చెంత విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయిస్తున్న భక్తులు



కొత్తకోట భవానీమాత ఆలయంలో..



పెబ్బేరులో..



అమరచింతలో..



కొత్తకోట కన్యకాపరమేశ్వరి ఆలయంలో..



ఆత్మకూర్‌లో సహస్ర కుంకుమార్చనలో పాల్గొన్న ఆర్యవైశ్యులు

బీమా చెక్కు అందజేత

పాన్‌గల్: మండలంలోని కేతేపల్లికి చెందిన బోయ స్వామి ఏడు నెలల క్రితం చేపల వేటకు వెళ్లి వలలో చిక్కుకొని మృతి చెందాడు. మృతుడికి బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ఉండటంతో పార్టీ ద్వారా మంజూరైన రూ.2 లక్షల చెక్కును మృతుడి భార్య శ్యామలమ్మకు శుక్రవారం కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి అందజేశారు. పార్టీ సభ్యత్వాలు ఉన్న కార్యకర్తలకు ప్రమాద బీమా కుటుంబానికి ఆసరాగా ఉంటుందన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

మండలంలోని కేతేపల్లికి చెందిన ప్రైవేటు పీఈటీ రమేష్ భార్య అనూష ఇటీవల అనారోగ్యంతో మృతిచెందడంతో బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే బీరం పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ జైపాల్‌రెడ్డి, విండో మాజీ డైరెక్టర్ రాజేశ్వర్‌రెడ్డి, అఖిలాష్‌రావు, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు శ్రీనివాసులునాయుడు, హన్మంతురెడ్డి, అశోక్‌నాయుడు, పరమేశ్వర్‌రెడ్డి, రామకృష్ణ, రవి, ప్రవీణ్ పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి బీమా చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి

నేడు సామాజిక తనిఖీ నివేదికలపై సమీక్ష

వీపనగండ్ల: మండలంలోని వివిధ గ్రామాల్లో 2022–23 ఆర్థిక సంవత్సరానికి మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా జరిగిన పలు అభివృద్ధి పనులపై సామాజిక తనిఖీ బృందం సభ్యులు తయారు చేసిన నివేదికలపై చర్చించేందుకు శనివారం మండల కేంద్రంలో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు ఎంపీడీఓ కతలప్ప తెలిపారు. ఎన్నికల నిబంధనలను అనుసరించి ఇన్‌హౌస్ సమావేశాన్ని ఏర్పాటు చేశామని, ఈ సమావేశానికి మండలంలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు హాజరు కావాలని ఆయన కోరారు.

గ్రామకంఠం స్థలం ఆక్రమణ

పాన్‌గల్: అధికారుల ఉదాసీన వైఖరితో ప్రభుత్వ స్థలాలు ఆక్రమణకు గురవుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. మండలంలోని తెల్లరాళ్లపల్లిలోని ఆరోగ్య ఉప కేంద్రం ఎదుట గ్రామ కంఠం స్థలాన్ని గ్రామానికి చెందిన పెద్ద హసన్, బాలపీరు, షాలీమియా అనే ముగ్గురు వ్యక్తులు ఆక్రమించుకొని ఇంటి నిర్మాణాలు కూడా చేపడుతున్నా సంబంధిత అధికారులు ఏమాత్రం స్పందించడంలేదన్నారు. ఈ అక్రమ నిర్మాణాలపై ప్రాథమిక ఆరోగ్య శాఖ తరఫున ఎంపీడీఓ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై ఎంపీఓ రఘురాములును వివరణ కోరగా.. గ్రామ కంఠం స్థలంలో అక్రమంగా చేపట్టిన నిర్మాణదారులకు నోటీసులు అందజేశామని, వారిచ్చే సమాధానం ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటూ ఆక్రమించిన స్థలాన్ని కాపాడుతామన్నారు.



ఆక్రమణకు గురయిన స్థలంలో కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలు

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

వీపనగండ్ల: మండలంలోని కల్వరాల గ్రామానికి చెందిన బండారు బాలయ్య ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందారు. దీంతో మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు ద్వారా అందిన రూ.10 వేల నగదును కార్యకర్తలు బాధిత కుటుంబ సభ్యులకు శుక్రవారం అందజేశారు. ప్రభుత్వ పరంగా వీరి కుటుంబాన్ని ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారులకు విజ్ఞప్తి చేశారు.

సూగూర్‌లో..

పెబ్బేరు రూరల్: మండలంలోని సూగూరు చెందిన ఎరవాటి మన్యం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, ఏఐసీసీ కార్యదర్శి చిన్నారెడ్డి ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎద్దుల విజయవర్ధన్‌రెడ్డి స్థానిక నాయకులతో కలిసి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి తోమాలపల్లి మన్యం, గ్రామ అధ్యక్షుడు నరసింహానాయుడు, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



కల్వరాలలో బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

పోలింగ్ కేంద్రాల్లో వసతులు కల్పన

అమరచింత: అసెంబ్లీ ఎన్నికల నిర్వహణలో భాగంగా పట్టణంలోని జెడ్పీ ఉన్నత, బాలికల ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులను ఆగమేఘాలు మీద ఏర్పాటు చేస్తున్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మున్సిపల్ కమిషనర్ మహమ్మద్‌ఖాజా, తహసీల్దార్ చాంద్‌పాషా తమ సిబ్బందితో కలిసి మౌలిక వసతుల కల్పనపై దృష్టి సారించారు. విద్యుత్ సౌకర్యంతో పాటు ఫ్యాన్లు, బల్బులు బిగిస్తున్నారు. అదే విదంగా పరిసరాల్లో ఉన్న చెత్త చెదారాన్ని పారిశుధ్య కార్మికులతో తొలగించారు. పట్టణంలోని అన్ని పోలింగ్ బూత్‌లతో వసతుల కల్పిస్తున్నట్లు వారు వెల్లడించారు.



బాలికల ఉన్నత పాఠశాలలో చెత్త తొలగిస్తున్న సిబ్బంది

నత్తనడకన డైనింగ్ హాల్ నిర్మాణం

అమరచింత: పట్టణంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థుల సౌకర్యం కోసం నిర్మిస్తున్న డైనింగ్ హాల్ నిర్మాణ పనులు నత్తనడకన కొనసాగుతున్నాయి. మన ఊరు–మన బడి నిధుల ద్వార పాఠశాలకు మంజూరైన నిధుల్లో భాగంగా ముందస్తుగా డైనింగ్ హాల్ నిర్మాణం చేపట్టాలని భావించిన అధికారులు సంబంధిత కాంట్రాక్టర్‌తో డైనింగ్ హాల్ పనులను మూడు నెలల కిందట ప్రారంభించారు. దసరా సెలవుల నాటికి పనులు పూర్తవుతుందని భావించినా.. నత్తనడకన పనులు కొనసాగుతుండటంతో విద్యా సంవత్సరం ముగిసే నాటికైన పూర్తవుతుందో లేదో అన్న సందేహాలను వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి పనుల్లో వేగం పెంచాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.



పాఠశాలలో పిల్లర్లకే పరిమితమైన డైనింగ్ హాల్ నిర్మాణ పనులు

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం



పెబ్బేరులో ప్రచారం చేస్తున్న నాయకులు

కొత్తకోట: బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని కార్యకర్తలు శుక్రవారం పట్టణ కేంద్రంలోని 7వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. దేవరకద్ర ఎమ్మెల్యేగా ఆల వెంకటేశ్వర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని, సంక్షేమ పథకాలు కొనసాగాలంటే బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని కోరారు. ప్రచారంలో సుభాష్, ఎల్ఐసీ రవి, లక్ష్మయ్య, రాజుసాగర్, రామస్వామి తదితరులు ఉన్నారు.

ఇంటింటి ప్రచారం

పెబ్బేరు రూరల్: మండల కేంద్రంలోని 5, 6 వార్డుల్లో పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు దిలీప్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఇంటింటికి తిరుగుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు.

వనపర్తి మండలంలో..

వెంకటాపురం, అంకూర్, చిమనగుంటపల్లి, చిట్యాల, చిట్యాల పడమరతండా, అచ్యుతాపురం గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల కమిటీ అధ్యక్షుడు శివన్న స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ బీఆర్ఎస్ మేనిఫెస్టోను వివరించారు. రాబోయే ఎన్నికల్లో మరోసారి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మంత్రి నిరంజన్‌రెడ్డికి అవకాశం కల్పించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు మాధవరెడ్డి, దేవేందర్, నరేష్, చిట్యాల రాము, నాయుడు, ఎంపీటీసీ ధర్మనాయక్ తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం ఓ వరం



వనపర్తి టౌన్: రక్తదానం చేయడం ఓ వరమని, ప్రతీ ఒక్కరూ రక్తదానం చేయడం అలవర్చుకోవాలని రెడ్‌క్రాస్ చైర్మన్ కుత్బుద్దీన్, రాజేందర్, బీజేపీ పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ధాన్యం ప్రవీణ్ 67వ సారి రక్తదానం చేయడంతో ఆయనను అభినందించి మెమొంటోను అందజేసి, శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రక్తదానం చేయడం వల్ల ఎన్నో లాభాలు ఉన్నాయని, రక్తదానం చేయడంతో ఆరోగ్యంగా ఉంటామన్నారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణ కార్యదర్శి రామన్న సాగర్, నాయకులు సుమిత్రమ్మ, విజయ్ కుమార్, ఆర్యవైశ్య సహాయనిధి వైస్ చైర్మన్ మంజుల, వజ్రాల సాయిబాబా, వెంకటేష్, కటకం చందు, ఎన్. రాజశేఖర్, ధాన్యం గౌతమ్ కుమార్, వివేక్ కుమార్, టెక్నీషియన్ తిరుపతయ్య ఉన్నారు.

‘బతుకమ్మ’ పర్యావరణంతో మమేకం

వనపర్తి: పర్యావరణాన్ని కాపాడుకోవటం అందరి బాధ్యత అని సింగిరెడ్డి వాసంతి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల క్రీడా మైదానంలోని గరుడ పుష్కరణిలో గ్రీన్ టీమ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బతుకమ్మ ఉత్సవాలకు ఆమె హాజరై మహిళలతో కలిసి కోలాటాలు ఆడారు.

ఆత్మకూర్: పట్టణంలోని వాసవీమాత ఆలయం, నీలకంఠేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం రాత్రి ఘనంగా బతుకమ్మ సంబరాలు, పల్లకీసేవ, హారతి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లా పరిషత్ చైర్మన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, చిట్టెం సుచరిత దంపతులు, చైర్‌పర్సన్ గాయత్రి బతుకమ్మ పూజల్లో పాల్గొని మహిళలతో కలిసి ఆడిపాడారు. కార్యక్రమంలో రవియాదవ్, ఎంపీపీ బంగారు శ్రీను, మాజీ ఎంపీపీ శ్రీధర్‌గౌడ్, జెడ్పీటీసీ శివరంజని, విండో అధ్యక్షుడు కృష్ణమూర్తి, లక్ష్మీకాంత్‌రెడ్డి, వైస్ చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ కోటేష్, రైతుసంఘం అధ్యక్షుడు విరేశలింగం, గాడి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అమరచింత: పట్టణంలోని దుర్గామాత మండపాల్లో శుక్రవారం ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, సుచరిత దంపతులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం చంద్రనాయక్‌తండాలో మారెమ్మ దేవత ఆలయంలో పూజలు నిర్వహించారు. బతుకమ్మ సంబరాల్లో పాల్గొని చిట్టెం సుచరిత కోలాటం ఆడారు.

మదనాపురం: మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో శుక్రవారం రాత్రి నిర్వహించిన బతుకమ్మ సంబరాలు భక్తి పారవశ్యంలో అబరాన్నంటాయి. బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సతీమణి ఆల మంజుల హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి బతుకమ్మతో ముడిపడి ఉందన్నారు. మహిళలు బతుకమ్మలను తయారు చేసి ఉత్సాహంగా కోలాటాలు ఆడారు. కార్యక్రమంలో ఎంపీపీ పద్మావతి, జెడ్పీటీసీ కృష్ణయ్య సర్పంచు రాంనారాయణ, బీఆర్ఎస్ నియోజక వర్గం మహిళా అధ్యక్షురాలు జయంతి, మార్కెట్ చైర్మన్ శ్రవణ్‌కుమార్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు యాదగిరి, కోఆప్షన్ సభ్యుడు చాంద్‌పాషా తదితరులు పాల్గొన్నారు.



మదనాపురంలో బతుకమ్మ ఆడుతన్న మహిళలు

పెబ్బేరు రూరల్: వనపర్తి జిల్లా కేంద్రంలో శుక్రవారం తెలంగాణ డయాగ్నోస్టిక్ హబ్‌లో ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బతుకమ్మలను పేర్చి మహిళా ఉద్యోగులు ఆటపాటలతో సంబరాలు జరుపుకొన్నారు. కార్యక్రమంలో పాథాలజిస్టు సిరిల్ నేతన్‌కుమార్, మైక్రోబయాలజీ డాక్టర్ చందులత, మేనేజర్ మల్లేష్, డీఈఓ రమ్య, రేడియోగ్రాఫర్లు విద్య, సయ్యద్, ల్యాబ్ టెక్నీషియన్లు శిరీష, రాములు, మణెమ్మ, శివలీల, శ్రీనివాస్‌రెడ్డి, నందకిషోర్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీరంగాపురంలో..

మండల కేంద్రంలోని అంగన్‌వాడీ మూడో కేంద్రంలో శుక్రవారం చిన్నారులు బతుకమ్మ సంబరాలు జరుపుకొన్నారు. అంగన్‌వాడీ టీచరు మంజులరాణి తయారు చేసిన బతుకమ్మలను శరణ్య, శైలు, జయశ్రీ, రాణి, దీపిక ఎత్తుకొని పాటలు పాడారు. అనంతరం బతుకమ్మలను చెరువులో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో చిన్నారుల తల్లులు గాయత్రి, సువర్ణ, పర్వీన్‌బేగం తదితరులు పాల్గొన్నారు.



జిల్లాకేంద్రంలోని పాలిటెక్నిక్ ఆవరణలో..



శ్రీరంగాపురంలో చిన్నారులు



వనపర్తిలోని తెలంగాణ డయాగ్నోస్టిక్ హబ్‌లో..



అమరచింతలో బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే చిట్టెం దంపతులు



ఆత్మకూర్‌లో..